# పుస్తక సమీక్ష

## సాంస్కృతిక కరదీపిక




**సంస్కృతి** అంటే ఒక జాతి సమగ్ర జీవనవిధానం. సమాజంలోని మానవులు నేర్చుకొన్న, అలవరచుకొన్న నమ్మకాలు, ఆచారాలు, అలవాట్లు, నీతుల కలబోతే సంస్కృతి. యుగయుగాలుగా ఎడతెగక ప్రవహిస్తున్న ప్రవాహమే హైందవ సంస్కృతి. ఇందులోనుంచి వచ్చినవే సంప్రదాయాలు, ఆచారాలు. వీటికి మన పండుగలు ముఖ్య కేంద్రాలు. ప్రతీ పండుగ వెనుక ఒక శాస్త్రీయత, సంప్రదాయం, వైజ్ఞానికత దాగి ఉన్నాయి. మన సనాతన హైందవ జీవన వ్యవస్థను సర్వోన్నతంగా రూపొందించడానికి రుషులు అద్భుతంగా కృషి చేశారు. వైజ్ఞానికతలేని సంప్రదాయాలు, ఆచారాలు మన సంస్కృతిలో కనిపించవు. ఉదాహరణకు ఉగాది పండుగలో జరుపుకొనేవన్నీ వైజ్ఞానికమైనవే. ముఖ్యంగా ఉగాదిపచ్చడి. ఇది ఆరురుచుల కలయిక. మానవ జీవితం అన్ని రుచుల కలబోతగా ఉంటుంది. ఇలా మన ప్రతి పండుగలోనూ ఓ శాస్త్రీయత కనిపిస్తుంది. మన సంస్కృతిలో పండుగలతోపాటు ఉపవాసాలు కూడా ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. శరీరంలోని అనారోగ్య లక్షణాల నుంచి మానవుని బయటపడవేస్తుంది ఈ ఉపవాసం. ఇలా మన ప్రతి పండుగలో, ఆచారంలో, ఆలయాల్లో వైజ్ఞానికత గోచరం అవుతుంది. ఈ విషయాలన్నిటినీ క్లుప్తంగా, సరళమైన భాషలో 'హైందవ సంస్కృతి- వైజ్ఞానికత' గ్రంథం రూపంలో అందించారు రచయిత డాక్టర్ కప్పగంతు రామకృష్ణ. ఈ చిరు కరదీపిక హైందవ సంస్కృతీ, సంప్రదాయాలకు దివిటి అని చెప్పవచ్చు. సనాతన ధర్మాన్ని కాపాడటానికి అహరహం శ్రమిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఈ గ్రంథాన్ని ముద్రించడం ముదావహం.

### హైందవ సంస్కృతి- వైజ్ఞానికత

**రచయిత:** డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
**పేజీలు:** 49, **వెల:** రూ. 25
**ప్రతులకు:** తిరుమల తిరుపతి దేవస్థానం పుస్తక విక్రయ కేంద్రాలు

## బుక్ షెల్ఫ్

### పరిపరి పరిచయాలు

**రచన:** విహారి (జేఎస్ మూర్తి)
**పేజీలు:** 152;
**ధర:** రూ. 200
**ప్రతులకు:** విహారి, సుధామ
**ఫోన్:** 98480 25600, 98492 97958




### శకున శాస్త్ర సర్వస్వము




**రచన:** కోటిపల్లి సుబ్బారావు
**పేజీలు:** 270;
**ధర:** రూ. 500
**ప్రతులకు:** తెలుగు బుక్ హౌజ్
**ఫోన్:** 92474 46497

### అలా ఆగు కాసేపు



**రచన:** ఏటూరి నాగేంద్రరావు
**పేజీలు:** 107;
**ధర:** రూ. 100
**ప్రతులకు:** ఏ. నాగేంద్రరావు
**ఫోన్:** 74166 65323

## పీవీ స్మృతి వనమాలిక



### వన రేడు.. మారేడు

మారేడును దైవ వృక్షం అంటారు. శివుడి అర్చనలో బిల్వానికి ఎంతో ప్రాధాన్యం కనిపిస్తుంది. మూడు మారేడు ఆకులను కలిపి త్రిదళం అంటారు.

''త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం
త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం'' అంటూ మన పూజా విధానంలో బిల్వాష్టకమే ఉంది. కార్తీక సోమవారాల్లో బిల్వార్చన, లక్ష బిల్వార్చనలు చేయడం శ్రేష్ఠమని చెబుతారు పెద్దలు. మహా శివరాత్రి సందర్భంగా పరమేశ్వరుడికి బిల్వార్చన చేస్తే ఎంతో పుణ్యప్రదమని పురాణ వచనం. శివ పూజలో తరించే మారేడు చెట్టును హిందువులు పవిత్రమైనదిగా భావిస్తారు. వినాయక చవితినాడు గణపతికి అర్పించే ఏకవింశతి పత్రాల్లో మారేడు రెండోది. మా వనంలో దాదాపు 20 మారేడు వృక్షాలున్నాయి.

మారేడు కాయలు గట్టి పెంకుతో వెలక్కాయల్లా ఇంకా కొంచెం పెద్దగానే కాస్తాయి. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అనేకసార్లు ఉత్తరాది వారు మారేడు కాయను పగులకొట్టుకొని లోపలి గుజ్జును పానీయంగా తయారు చేసుకుని తాగడం నేను చూశాను. ఆయుర్వేద ఔషధాల్లో దీన్ని వాడతారు. అనేక అనారోగ్య సమస్యలకు పరిష్కారాన్ని చూపే ఈ వృక్షం పదునైన ముళ్లను కూడా కలిగి ఉంటుంది. మారేడు చెట్లలో త్రిదళ బిల్వ వృక్షాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఏక బిల్వం, మహా బిల్వం (ఐదు దళాలు) వృక్షాలు కూడా ఉంటాయి.

ఆయుర్వేదంలో మారేడు ఫలం, మారేడు బెరుడుతో అనేక ఔషధాలు తయారు చేస్తారు. అతిసార వ్యాధితో బాధపడుతున్న రోగికి ఈ పండ్లలోని గుజ్జుతో రసం చేసి తాగిస్తారు.

- మారేడు ఆకురసం చక్కెర వ్యాధి నివారణకు ఉపయోగపడుతుంది.
- ఆయుర్వేదంలో వాడే దశమలంలో మారేడు వేరు కూడా ఉంది.
- బిల్వ వేరు, బెరుడు, ఆకులను ముద్దగా నూరి గాయాల మీద అద్దితే త్వరగా మానుతాయి.

**- ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

**అది ఎవరు?**

(...13వ పేజీ తరువాయి)

### సమాధానం

సైన్స్ నియమం ప్రకారం.. బయట వాతావరణం చల్లగా ఉంటే అద్దానికి వెనుకవైపున మసగ్గా ఓ పొర ఏర్పడుతుంది. అంటే, బయటినుంచి అద్దాన్ని ఎంత తుడిచినా లోపల ఏం ఉందో కనిపించదు. ఇక, ఈ కేసులో లోపల హత్యను తాను బయట కిటికీ అద్దంలోంచి చూసినట్టు శివ పోలీసులకు చెప్పాడు. ఇది అసాధ్యం. తనే ఆ అమ్మాయిని చంపి ఏమీ తెలియనట్టు శివ పారిపోవాలనుకొన్నాడు. అయితే, వీధి చివర్లో సీసీటీవీలో తాను పడినట్టు గుర్తించిన శివ.. ఆ వెంటనే తానే స్వయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి అమాయకుడిగా నాటకమాడాడు. తన ప్రేమను నిరాకరించిందన్న కారణంతోనే ఈ హత్య చేసినట్టు శివ తర్వాతి విచారణలో ఒప్పుకొన్నాడు.